# కాబోయే తల్లి

-డా॥ సోమరాజు సుశీల

"కుసింత మజ్జిగుంటే పోత్తారా రత్తప్పా? పిల్ల దానికి కాల్లు వాపులొచ్చినాయంటగా? ఎవురికన్నా చూపిచ్చినారా?" ఇంకా నాలుగు దిక్కులా తెల్లారకుండానే చల్ల కోసం ముంతతో సహా పెత్తనాని కొచ్చింది మాలక్ష్మమ్మ.

"ఆ... నిన్న సందెటేళ కాపడవెట్టి రెండు గోలీలిచ్చి నాంక కుసింతొ చులాగ్గనే వుందిలే. కానీ ఏం పిల్లలో ఏం లోకవో... ఆపనేరు ఓపనేరు. మనవిలాంగ్గడే టోళ్ళవా... ఇంకో సిటెలో కానుపవతాదన్నాకూడా గడ్డి మోపెత్తుకుకొత్తేగానీ వణ్ణవెట్టేది కాదు మాయత్త" ఎప్పటిరోజులో తల్చుకుని మళ్ళీ ఇంకోసారి నిట్టూర్చింది రత్తప్ప.

"ఆ వూసులిప్పుడెందుకే తల్లా! పగోళ్ళకి కూడా వద్దు! ఏవే అమ్ములూ మూలుగుతూ పండుకుని ముసల్దాన్ని గాబరా ఎట్టేబదులు ఓ పాలి డాక్టరమ్మ కాడికి పోరాదంటే!"

"ఈ ముసిల్దాన్ని గాబరా ఎడితే నాకేటొత్తాది? అసలే నా సావునే సత్తంటే! కాల్లు వాయాలని నానేవన్నా పూజలు సేసానా? ఈ వీది చివరి డాక్టరమ్మ కాడికి పోతే రాజమండ్రం పోయి అన్ని పరీచ్చలు సేపిచ్చు కొమ్మని సిట్టిచ్చినాది. ఈమెతాన అన్ని మిసన్లు లేవంట. రేపు పొద్దుటేల బస్సుకి నేనూ మావా పోదారనుకుంటుండాం! మరి డబ్బు సూసుకోవాల్నా! ఈ కూస్తకీ ఈవిడేదో పేద్ద ఆపేచ్చమంతురాలిలాగా నన్నల్లరి పెట్టేత్తున్నాది. ఇగో! ఈ మజ్జి గట్టికెల్లి నీ పని నువ్వు సూసుకో!"

"పోతాలేవే మాయమ్మా! ఏదో పెద్ద పాణాలం వుండాం గాబట్టి నోరూరుకోక తోసినదేదో అంటాం. అంతోటి కోపవెందుకే!" అంటూ తలుపు జేరేసి వెళ్ళిపోయింది.

ఆ ఇల్లు బక్కోడనబడే చిన్న రైతుది. ఆ కుటుంబానికున్నది రెండెకరాల మాగాణి, అరెకరం నారుమడి చెక్క. వాడు చీకటితో వెళ్ళినవాడు దీపాలు పెట్టేవరకూ పొలంలోనే పటుంటాడు. రత్తప్పకి ఆరుగురు పిల్లలు పుట్టిపోయాక వీడొక్కడు దక్కాడు. కూచుని తినే అలవాటు లేదు రత్తప్పకి. నాలుగు గేదెలు పెట్టి పాడి చేస్తూ అంతో ఇంతో డబ్బు వెనకేస్తూ వుంటుంది. ఏడేళ్ళ క్రితం కొడుక్కి పెళ్ళి కూడా చేసింది. ఏరీ కోరీ చక్కని చుక్కని తెచ్చి పెళ్ళిచేసింది.

అది తల్లిలేని పిల్ల. రాజమండ్రిలో పెరగడంతో కాస్త టౌనుగాలి వంటపట్టింది. పైగా అయిదో క్లాసు వరకు చదువుకుంది కూడా. దాని కళ్ళకి ఆ ఊరూ, అక్కడి మనుషులూ, అత్తా, రెండెకరాల కామందయిన పెనిమిటీ ఆనరు. తనకి తల్లి లేకపోవడంవల్లే ఇంత దరిద్రపు కొంపలోకి రావల్సి వచ్చిందని అందరి మీదా కోపమే! కానీ ఏం చెయ్యలేక, కొడుకు కూడా తిరుగుతూ వాడి మీదే పంచప్రాణాలూ పెట్టుకుని తిరిగే అత్తమీద తన అథార్టీ చూపిస్తుంటుంది. తనెంత విసుక్కున్నా పట్టించుకోని అత్తంటే దానికోమూలెక్కడో ప్రేమ లేకపోలేదు.

బక్కోడికి తన పొలమేవిటో, తన లోకవేమిటో! ఇంక ఎవ్వరి సంగతీ పట్టదు. ఇంటికి రావడం. ఇద్దరాడవాళ్ళు చెప్పినవన్నీ వినడం. పెట్టినవి తినడం. దొడ్లో మంచ వేసుకుని గుర్రుపెట్టడం. అంతే వాడికి తెలిసినది. ఈవేళ

## వలపు గేయం

ఎవరదీ నామదిని దోచినదీ
శిలనైన నన్నే కదిలించినదీ ॥ఎవరదీ॥
ఎలాగ నా ఎలనాగ పున్నాగ పువ్వైనది
ఎలాగ నా కలవాణి సన్నాయి నవ్వైనది
అలాగ ఇలాగ నా మనసునే లాగినది
నా ఇంట పదమంట జంట గువ్వైనది
॥ఎవరదీ॥
నా కంట కలల పంట పండించినదీ
నా మదిని మధురోహల నింపినదీ
ఆ నాతి నా రాతి గుండెనే మరిగించినదీ
ఆ విరిబోణి నా గుండె నావిరి చేసినదీ
॥ఎవరదీ॥
ఇంపైన కనసొంపైన వినసొంపైన
వలపు స్లంపైన నా తరుణి నాకు నచ్చినదీ
నాలోన లోలోన నా ఎదలోన
నా మది గదిలోన వలపు వల నుంచినదీ
॥ఎవరదీ॥

-బి. రాంబాబు

పొలవెళ్ళేటప్పుడు అన్నం పట్టికెళ్ళలేదు. రెండయినా రాకపోయేటప్పటికి రత్తప్పకి గాభరా వేసింది.

ఏటే అమ్ములూ! ఇంకా బక్కోడు వణ్ణానికి రాలేదు. నీకేవన్నా సెప్పినాడా? ఒక్క రెక్కమింద కట్టం. కూడు దినకుండా సేసే పనేంటే అమ్మా!"

"ఇందాకట్నించి సూత్తన్నాను! ఏంటత్తా నీకంత అదెర్నం! నీ కొడుకొక్కడే పొలవెల్తన్నాడా మనూళ్ళో? ఇంతోటి మగోడ్ని పొలానికంపి యుద్దానికంపినట్లు మనమంతా మొక్కులు మొక్కాలంటా ఏంటి? అంతబ్బరాలు పోయేదానివి ఇంకో పదెకరాలు కొనుంచకపోయావ్! కామందుల్లా కూకుని తినేటోళ్ళం. ఒక్క నిమిసం ఇంటికాడ కూకోనియ్యక, పొలవెల్లి పన్లు సేసుకోనియ్యవు. మజ్జిన నే సత్తన్నాను. నీకంతగా తోచకుంటే ఇంకో రెండు గేదెల్నెట్టుకో! ఆడికి కాస్త బారవేనా తగ్గుతాది" అటుపక్కనించి ఇటుపక్కకి ఒత్తిగిల్లి అనాల్సిన నాలుగు తేనేసి మళ్ళీ అటు తిరిగి ముసుగెట్టేసింది "ముప్పొద్దులా ఆడిగోలే! వేరే ఏ పనీ లేదు" అని గొణుక్కుంటూ.

"నా కొడుకుని నేను తల్చుకోకపోతే ఇంకెవరు తల్సుకుంటారే? ఆదుసులు సెప్పకపోతే నన్నడ్డంత రంగా అడివిలో పడేసిపోయిన మీ మావ కతలు సెప్పు కోమంటావా? నీ మొగుడి గురించి తల్సుకోడానికి కూడా నీ పర్మీసను కావాల్నా? అన్నారం గుళ్ళో పొర్లు దణ్ణాలెట్టి కన్నానే ఆణ్ణి. గెంజీ తాగీ తాక్కా ఎన్ని పాట్లో పడి పెంచుకున్నానే ఏటనుకుంటున్నావో!"

"ఓర్నాయనో! కన్నావులే మాలావు గోప్ప కొడుకుని. అందుకేనా తల్లా అతి గొప్ప పేరెట్టినావు బక్కోడని! ఓ నాగరాజనో, సెరభ్రావనో, క్రిష్ణమ్మూర్తనో ఎట్టచ్చు కదా! బక్కోడంట బక్కోడు. ఎలా పిలవాలో కూడా తెలియక సత్తన్నా"

"ఏందే నీకు తెలవంది! మొగుడ్ని మావా అని పిలవాలని కూడా ఎవురూ సెప్పలేదా? పెద్దదాని మీద ఇంత బయవూ బక్తన్నా వుండద్దంటే?"

"బయవయితే సాలానే వుందిలే ఆడు రాగానే సెవుల్లో ఏటూత్తావోనని! బక్తెందుకు? నువ్వేవయినా అంకాలమ్మోరివా? నీ కొడుకొచ్చేదాకా నాక్కూడెట్టవా? మనవిలాగు బజిని సేయటవేనా?"

"అయ్యో తల్లీ పదరా? మర్చే పొయ్యాను. వుత్త మడిసివి కూడా కాదు" అంటు గబగబా రెండు గిన్నిల్లో అన్నం వడ్డించుకొచ్చింది. ఇద్దరూ అంటుండగా దిగబడ్డాడు వాళ్ళ కళ్ళ దీపం.

"నువ్వు తిని పండుకోవే అమ్ములూ! నానెడతాలే వాడి కణ్ణం!" అని లేవబోయింది.

"ఇగో అత్తా! నువ్వాతలకెల్లు! కడుపు నిండేలాగానే పెడతాలే ఆడికణ్ణం" అని అమ్ములు వాడికి మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

"ఏం లేదు లేవే! నిన్నిద్దరం డాక్టరమ్మ కాడి కెల్లినాం గదా! ఆమె రాజమండ్రం పెద్ద డాక్టరమ్మ దగ్గరకెల్లమని చిట్టిచ్చింది. ఏయే పరీచ్చలు చేయించుకోవాలంట. ఎంతట్టి కెల్లమన్నారంటే ఎయ్యి రూపాయిలన్నా

## ప్రశ్న సజీవం

తనను తాను చూసుకోవాలన్నా
ఎదుటి వాడిని చూడాలన్నా 'ప్రశ్నే' అద్దం
ప్రశ్నకే సమాధానం వుండేది
అందులోనే సమస్తమూ ఆవిష్కృతమయ్యేది
సమాధానం లేని ప్రశ్న ఈ ప్రపంచంలో ఉండనే ఉండదు
ప్రశ్నించిన వాడినే ప్రశ్నించటం చాలామంది అలవాటు
ప్రశ్నకు ప్రశ్నే సమాధానం అని వాళ్ళ భావన
వాళ్ళకు ప్రశ్నించడమే అలవాటు
సమాధానాలు చెప్పరు వాళ్ళు
వాళ్ళు అర్థంకాని పదానికి ఆనవాళ్ళు
మరికొంత మంది ప్రశ్నలకు స్పందిస్తారు
ఇంకొందరు ప్రశ్నలకు సంధిస్తారు
వీళ్ళు ప్రశ్నించే అవకాశం పొందరు
ప్రశ్నంటే- ఎదుటి హృదయాంతరాంత రాంతరాల్లోకి తొంగి చూడడమే
ప్రశ్నంటే- ఒక మనసును అర్థం చేసుకోవాలనే ప్రయత్నం
ప్రశ్నంటే ఎదుటి మనిషి పట్ల మనకున్న స్పందన
ప్రశ్నంటే ఒక అనుమానం
ప్రశ్నంటే ఒక ఆజ్ఞ
ప్రశ్నంటే ఒక వివరణకు అవకాశం
ప్రశ్నంటే సమస్త సృష్టి రహస్యాల నావిష్కరించే జ్ఞానవృక్షానికి బీజం
ప్రశ్న సజీవం
అది ఉన్నంత కాలం ప్రగతి ఉంటుంది
అవును, ప్రశ్న అభ్యుదయానికి మూలం

**-బి. విజయ**

వుండాలంది. వువ్వుడే మన సీతారాములు మాట్టారింటికి పోయొత్తున్నా! వడ్డీ అక్కర్లేదులే పంటల్లో ఇచ్చేయమని ఎయ్యి రూపాయలిచ్చాడు. ఆయన గారితో బాటు బాంకుకెల్లి డబ్బులు తెచ్చేటప్పటికి ఇదిగో ఈ జామయింది" అన్నాడు.

తెల్లవారుతూనే కోడల్ని లేపి తలదువ్వి జడేసింది. రెండు మందార పూలు కోసుకొచ్చి తల్లో పెట్టింది. పులుసన్నం కలిపి ఇద్దరికీ కారేజిలో కట్టిచ్చి రోడ్డు దాటేవరకూ చూసొచ్చి లోపల పనిలో పడింది. అలవాటుగా పనులు చేతులు చేసుకుపోతున్నాయిగానీ మనసంతా పిల్లమీదే! ఒకటే గుబులు. "ఎలా బయలేత్తావురా ఓ సత్తిన్నారాయన సామీ! తండ్రీ! తల్లీ బిడ్డా ఏరుపడ్డాక నీ కొండకొత్తాం నాయనా! అసలే తల్లి లేని పిల్ల. నువ్వు ఓ కంట కాయాల. నే మొక్కిన మొక్కులు ఏయన్నా మర్సిపోతే ఆనక నే తీరత్తాగానీ బిడ్డ జాగర్తరా తండ్రీ! మొన్న నాగుల చవితికి పాలు పోసినాం గదా నాగులయ్యా! మరి కడుపు సలవ కోసరవే గదా! ఈ ఇంట సంటోడు ఎప్పుడు పారాడతాడోనని ఎదురు సూసి సూసి కల్లు కాయలు కాసి పోతుండాయి. మాకన్ని బాగ్యాలూ బిడ్డలతోనే కదా! అది కూడా ఇంత ముచ్చట సేస్తన్నావేంటి బగవంతుడా!" అని సాయంత్రం వరకూ తనకి గుర్తొచ్చిన దేవతలనందరినీ నిలదీస్తునే ఆ పనీ ఈ పనీ చక్కపెట్టుకుంటోంది.

రాత్రి పదవుతోందనగా మొగుడూ పెళ్ళాలిద్దరూ ఇల్లు చేరారు. "నా కాకలి కావట్లేదత్తా! మావా నేను ఇట్టెన్లు తినేసి బస్సెక్కినాం. నన్ను లేపమాక" అని అంటు వస్తునే కాళ్ళూ చేతులూ కడుక్కుని చాప పర్చుకుని దుప్పి ముసుగెట్టేసింది అమ్ములు.

రత్తప్పకి కాళ్ళూ చేతులూ ఆటలేదు. "ఏందిరా బాబయ్యా! ఏటన్నాది డాక్టరమ్మ! అంత సరింగనే వుందంటనా?"

ముసిముసిగా నవ్వుకుంటు "నువ్వు పిల్లలో అని మాలావు గోలెట్టేసినావు కదా! దేవుళ్ళందరు పోటీలు పడినట్టున్నారే! నీ కోడలి కడుపులో కవలలున్నారంటే" అన్నాడు.

"అబ్బో! ఎంత తీపి కబురు సెప్పావురా నాయినా ఇంకిల్లంతా పండగేరా!"

"ఇద్దరూ మగోళ్ళేనంటే?"

"ఏవే అమ్మాయా! నా తల్లే! ఎందుకంత గుబులు గుండావు! ఏటోనని అదిలిపోతండాను. మీ మావ కవలల్లో వాడే కదే! తొమ్మిదీ పండగనే రాజమండ్రం ఎల్లిపోవాలి. ఆ డాక్టరమ్మ ఆస్పత్రి కాడే ఓ గది తీసుకుందాం. నే వుండా కదే. ఇంటన్నావా?"

"వూ" అని ఓ మూలుగు వినిపించింది.

"పండుకోలే మాయమ్మా! బస్సులో వల్లు అదిరిపోయుంటాది. పొద్దునే లెక్కొడతాలే"

దీపం తగ్గించి రత్తప్పా నిద్దరోదామనుకుందిగానీ కన్ను మూతపడితేనా! "అసలే బక్కోడు పేరేందని గునస్తా వుంది. రాముడూ లక్ష్ముడు అని పెట్టాలి. కర్సయితే మానె ఓ మంచి పాడావుని తోలుకు తెచ్చుకోవాలి. ఇంక ఎంత పనో!" తెల్లవార్లూ ఇంట్లో పారాడబోయే మనవల్ని తల్చుకుంటు ఒకటే సంబరం. తెల్లవారుతుండగా కన్ను మూతపడింది. ఈ లోపల

## ముగడ బాణీలు

మనిషికి 'మరుపు'
దేవుడిచ్చిన కానుక!
'వలపు' ఇల్లాలి
జ్ఞాపిక!!
జైళ్లల్లో ఖైదీలకు
'రక్షణ' కరువు!
జైలు సిబ్బందే
ప్రభుతకు బరువు!?
క్రికెటర్లకు
'ఫీజు' కోట్లా?
అసువులు బాసిన
కమాండోలకు లక్షలా!?
పేదల గూడాల్లో
'సహపంక్తి' భోజనం
ఓటర్లను ఏమార్చే
సమ్మోహనాస్త్రం!?
విద్యాలయాలు
'శిక్షణా'లయాలా?
కాదు, కాదు! పిల్లలకు
'శిక్షా' నిలయాలే!
జాబిల్లిపై 'చంద్రయాన్'
ప్రయోగం
ధర వరలు మాత్రం
చుక్కలతో చుంబనం!!

–ముగడ రామకృష్ణ

## ఊరు

నయన పుష్పాలు విచ్చుకునే
తొలి మహత్తర మధుర క్షణంలో
అమృత రూప లాలిత్య దర్శనం!
ఊహ ఉరికే నాటికి
అనురాగ స్పర్శానంద పల్లవ
మృదు ఆలింగనం!
బుడిబుడి అడుగుల
చిందుల సందడితో
వెల్లివిరిసిన
కోటి దీపకాంతుల
భాగ్యోదయం!
గమనం
వీధిలో పరుగుల హోరై
పులకింపజేసే పరిచయాలకు
నాంది పలికింది!
ఆటపాటల
హుషారు జోరులో
కాలానికి సంకెళ్ళు వేసిన
నేస్త రాజాల కరచాలనాలు!
పుట్టి పెరిగిన పుడమిలో
స్పృశించిన ప్రతి మట్టి కణం
ఓ మధుర గాథను ఆవిష్కరించే
జ్ఞాపకాల అపూర్వ కళాఖండం!
ఆలోచనలకు రెక్కలొచ్చి
రివ్వున ఆకాశ పథంలో విహరించినా
పేగు బంధం సూత్రంతో
పునీతం చేసే
తీయని స్మృతుల దొంతర్లు ఎన్నో!
ఉప్పెనలా ఊసులు ఎగసిపడి
వాయులీనంలో వొదిగిన
ప్రతి జాడా
అద్భుత భావ వీచికా రస ప్రపంచ
బంగరు సోపానాల ఆనవాలే!

-వంగర పరమేశ్వరరావు

బక్కోడు లేవడం పొలవెళ్ళడం కూడా అయిపోయాయి.

సూర్యుడు సగం నెత్తికెక్కేటయానికి లేపంగా లేపంగా లేచి నీళ్ళు పుక్కిలించి కూచుంది అమ్ములు. కాఫీ గ్లాసు చేతికిచ్చి పక్కన కూర్చుంది రత్తప్ప.

"ఏటమ్మా! రేతిరి నించి అలాగ్గున్నావు! గుబులు పడతన్నావా ఏంది? ఏ వైద్యకాలు లేని రోజుల్లోనే మా అత్త రెండుతూర్లు కవలల్ని కనలేదా? ఆళ్ళందరూ మారాజుల్లా బతకలేదా? ఎందుకురా నీకంత బయం? మా వంతా లేవా?"

"లేదులే అత్తా! వూరికే వళ్ళు అదిరినట్టయి అలాగున్నాలే! మాపటికి తగ్గిపోతుందిలే" అంది.

ఆ పూటకలా సరిపెట్టుకున్నా ఆ పిల్లదాని ముఖంలో మునపటి కళలేదు. కిటికీ పక్కన కూచుని ఒకటే ఆలోచన. అన్నం సగం సగం తినడం మధ్యలోనే లేచిపోవడం. ఒక నవ్వులేదు. తుళ్ళూ లేదు. ఎదురు సమాధానం చెప్పడం అసలేలేదు. దానితో రత్తప్పకి గాబరా ఎక్కువయిపోయింది.

"అయేదేదో అయేది. ఇప్పుట్నించీ కవలలని తెలియడంతో పిల్లది గాబరాపడి పోతున్నాది. ఆ రాజమండ్రం ఎల్లకుండా వున్నా పొయ్యేద"ని రత్తప్ప నాల్రోజులాగి బక్కోడినే కదిపింది.

"ఏట్రా బక్కోడా! మీ యావిడలాగుంటున్నాది? నిజ్జంగా డాక్టరమ్మ ఏటన్నాది? బయంనేదు కదా!"

"అప్పుడే సెప్పినాను కదే! బరువు పనులు సెయ్యమాకమంది! రోజూ ఏదన్నా ఓ పండు తిని గిలాసుడు పాలు తాగమన్నాది. ఓ ఎర్రగోలీ, తెల్లగోలీ దినాం రెండు తూర్లేసుకోమన్నాది. నెలకోపాలొచ్చి సూపిచ్చుకోమన్నాది. ఇంకేటయినా తేడా వుంటే ఆమె ఇంటికి అంపిత్తాదా? దీనిక్కాత్త తెలివెక్కువయి ఏడత్తాందిలే!"

"తెలివెక్కువవడం ఏందిరా? నాతో చెప్పరాదా! ఆల్ల పిన్నమ్మకి కబురెట్టీరా? పురుడయిందాకా మనతో వుంటాది"

"అదేం అక్కర్లేదులేవే! నీకు తెలిత్తే తిడతావని నేనిన్నాల్లూ అన్లా!"

"ఇగో మావా! నువ్వు నోరు మూసుకోనాతలకెల్లు! ఆడంగుల్లో పెదబావలాగా నీకిక్కడేం పని? నీ కోసర విందాక సత్తెవన్న వచ్చిపోయాడు. ఏటో కనుక్కోరాదూ పోయి!"

"ఏంటే నీ కత! నాతో ఆడు మాట్టాడితేనే ఆడంగుల సబయిపోయిందా? ఇంతకీ ఏంటి నీ బాద? అమ్మా

## సెల్‌ఫోన్

నేడు అనుక్షణం నీడలా
వెన్నంటే ఉంటున్నది సెల్లు!
అందుకే...
అది వెంట లేనిది కదలడంలేదు
గడియారంలోని 'సెకను' ముల్లు!
అదొక హస్తభూషణం
సదా దానితోనే సహజీవనం.. సంభాషణం!
గుండె జల్లుమనేలా
బిల్లుతో జేబుకు బిల్లు పడినా...
సొల్లు కబుర్లకు లేదసలే అంతం!
అవసరమున్నా లేకున్నా...
పంతం నెగ్గించుకొనైనా
చేసుకుంటున్నారందరు దాన్ని సొంతం!
ఉత్తర ప్రత్యుత్తరాలకు
పాతరేసిన సెల్లు...
సంబంధాలను కలుపగలదు...
అవసరమైతే...
పీటలపై పెళ్ళినీ ఆపగలదు!
పచ్చని కాపురంలో
చిచ్చు పెట్టనూ కలదు!
అది ప్రకృతి పాలిట శాపం
ప్రేమికులకు మాత్రం వరం!
మంచీ, చెడూ తారతమ్యం లేక...
కబుర్లను / మోసుకొచ్చే సెల్లు
నేడు అందరి మనసులను దోచే
ఓ హరివిల్లు!!

## అమ్మ

క్షరాల్లోనే / అమ్మదేవత!
నిజమే
ఆమె జన్మదాత / జీవిత నిర్ణేత!
నవనీత హృదయ / పెల్లుబుకిన దయ!
మరి...
సంతానం కలహిస్తే...
సంతాపం ఆమె సొత్తు
ఇంత గొప్ప అమ్మ జన్మ
అప్పుడే చిత్తు చిత్తు!!

–దాస్యం సేనాధిపతి

అన్నా సెప్పవు! తల్లా అన్నా సెప్పవు! నీలో నువ్వే కుళ్ళతా వుంటే మాకెలా తెలుత్తాదీ? ఇన్నాళ్ళకి బగమంతుడు కల్లుతెర్సి ఇల్లంత నింపతన్నాడని మేము మురస్తా వుంటే నీ ఏడుపు మొకవేంటి? నానేవన్నా దుంగలెత్తిత్తన్నానా? దూలాలెత్తిన్నానా?"

"నీకెందుకు నా వూసు? నా ఏడుపేదో నేను ఏడవటానికి కూడా సొతంత్రం లేదా ఈ కొంపలో?"

"అదే నేనడిగేది! ఎందుకేడుత్తున్నావో సెప్పి ఏడవకపోతే ఎలా తెలుత్తాదీ?"

"నీకర్తం కాదులే! ఒక్క కొడుకునెట్టుకుని వున్నదీ మన్నదీ ఆడికే ఎట్టుకుంటావు. సందేళకల్లా కులకతా కొడుకుతో ముచ్చట్లేసుకుంటావు. ఆడికా పెద్ద సంపాదన సేసే తెలివితేటలు లేవు. ఎద్దులా సాకిరీ సెయ్యమంటే సేత్తాడు. రెండకరాలతో మా రోజులెలా గైనా ఎల్లిపోతాయి. మరి నా బిడ్డల గతేంది? ఇద్దరు మగోళ్ళు పుట్టి ఇక్కడేం తిని పెరుగుతారు? ఏం చదూ కుంటారు? ఇంతోటి జమీందారీ పంపకాలెడితే ఆళ్ళకేటొస్తుంది? అసలు నే కనుక్కునే బిడ్డలకి దరిద్రం రాకూడదురా దేవుడా అనే నేనిన్నాళ్ళూ బిడ్డలొద్దను కున్నా! పైకంటే సచ్చిపోతావని ఎప్పుడూ నోరిప్పలా! పోన్లే ముసల్ది మరీ సచ్చిపోతోంది ఓ బిడ్డనెలాగో కని పెంచుకుందాంలే అని దైర్నంసేత్తే ఇంతోటి మన వైబవానికి ఇద్దరుడతారుట. మహరాజులు. ఎలాగరా బగమంతుడా అని బెంగెట్టుకుని సత్తన్నా! ఇన్నావు కదా నా ఏడుపుకి కారణం! నీ కల్లు సల్లబడ్డాయి గదా? ఇంగ నిమ్మిలంగుండు!"

నోరు తెరుచుకుని కోడలు మాటలు వింటున్న రత్తప్ప పకపకా నవ్వేసింది. "ఓసి నీ ఇల్లు బంగారం గానూ! ఇంగా సిన్నపిల్లవనుకుంటుండా! నీ పొట్టలో ఇంతింత ఆలోసన్లుండాయంటే! నేను నా కొడుకుతో కుసింత మాట్లాడితేనే ఎటకారాలాడతావ్! ఇంకా బూమ్మీద పడని బిడ్డల మీద నీకెంత బెమే! ఎలా బతుకుతారోనని బయవేంటే? మన పక్క మేడ రాజమ్మకి ఇంక బిడ్డ పుట్టరని చెప్పారట కదా! తెగ బాదపడిపోతోంది.

ఒకడ్నామెకి పెంపుకిద్దాం. పాలోళ్ళేగదా! ఆ ఆత్తి మొత్తం ఆడికే వత్తాది. నువ్వు ముందు కని ఓ నెల్లాళ్ళు పెంచినంక బరువుగుందని చెప్పు. అప్పుడామెతో మాట్లాడుదాం! ఎప్పుడూ కలకల్లాడతా వుండాల. అట్ట పొయ్యి నాలుగు బంతిపూలు తెంపకురా గుమ్మానికి కడదాం! నెగుమరీ..." ■